R.No.M.3152 Estd. 1930

# జమీన్ రైతు

ZAMIN RYOT
NELLORE.

సంపుటం 15 | సంచిక 15 | శుక్రవారం 14—4—44 నెల్లూరు. | వెల 0—1—6.

## అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు వర్కర్ల సమావేశం

ఈ నెల 24, 25 తేదులందు నాగపూర్‌లో జరుగును.

అన్నిరాష్ట్రములలోను జాతీయతత్వ ప్రపూరితులగు విద్యార్థులందరు వేర్వేరు సంఘాలు నెలకొల్పుకొని పనిచేస్తున్నారు. యీ సంఘాలన్నింటిని సంఘటితపరచి పనిచేయుటకు అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు నిర్మించారు. వివిధరాష్ట్రములవారు ఒకరి అనుభవాలు ఒకరు తెలుసుకోవటం పురోగమాభివృద్ధికి దోహదమిస్తుంది.

కాని అన్నిరాష్ట్రములనుండి జాతీయ విద్యార్థి ప్రతినిధులు విచ్చేయప్రార్థన. వివరాలకు ప్రధానకర్తకుంటే, సెక్రటరీ, బొంబాయి స్టూడెంట్సు యూనియన్, కేరాఫ్ లలితమోహన్ అమ్మాదాస్ అమాల్గమేటెడ్ ఇండస్ట్రీస్, రహింతుల్లారోడ్, హోంటిస్ట్రీటు, ఫోర్టు, బొంబాయి.

# యుద్ధపురాణం ★

### కోహిమాపై జపాన్ దాడి - ఇంఫాల్‌వద్ద ఘోరసంగ్రామం - ఒడెస్సా విముక్తి - యుద్ధానంతర యూరప్ వ్యవహారాలలో అమెరికా అసక్తి

ఇంఫాల్‌కు దక్షిణంగానున్నూ ఈశాన్యంగానున్నూ జపానువారితో తీవ్రయుద్ధ పోరాటాలు జరుగుతూన్నవి. ఇంఫాల్‌నుంచి దిమాపూర్‌పొయ్యే 80 మైళ్ల మార్గంలో జపానువారి ఒత్తిడి పూర్తిగా ఉంది. ఈ ప్రాంతంలో కొహిమా అనేపట్టణంపైకి జపానువారు ఎత్తిపోతున్నారు. ఇంఫాల్‌కు సైయుతిగా ఉండే టమూ పట్టణాన్ని జపానువారు లొంగదీసుకొన్నారు. ఇంఫాల్‌కు సరఫరాలందకుండా చెయ్యాలని కాలేయు బిషెన్‌పూర్‌వద్ద పశ్చిమంగాపొయ్యే కొండమార్గాన్ని జపాను సేనలు అరికట్టుతూన్నవి. అయితే ఇంఫాల్‌లోనికి ప్రవేశించడానికి యింతవరకూ జపానువారు ప్రయత్నం చేయలేదు. ఈ యుద్ధ విషయమై న్యూయార్కు టైమ్సు పత్రిక సంపాదకీయ వ్యాసంలో ఈ విధంగా వ్రాసింది "హిందూ దేశంలోనికి చొచ్చుకొని రావడానికిచేస్తూన్న ఈ జపానువారి ప్రయత్నానికి చాల సన్నాహాలు చాలకాలం జరిగి సవ్యంగా ఏర్పాట్లు చేసుకొన్నట్లున్నది. ప్రయాణం చేయడానికి ఎంతమాత్రం వీలులేదని ఎంచబడుతూన్న కొండ మార్గములో 150 మైళ్లపైగా ఉండే దూరాన్ని లెక్కచెయ్యక తనసేనలను, ఫిరంగి సామానులను, టాంకులను తీసుకొనివచ్చి ఒక్కుమ్మడిగా యుద్ధం చేస్తున్నారు. కాని భయంలేదు. బ్రిటిషు సైనికదళాలు వీరిని అరికట్టడానికి యుద్ధరంగానికి బయలుదేరిపోతున్నాయి."

### బర్మా యుద్ధం

ఇది యిట్లుండగా చైనా-అమెరికాల సేనలు ఉత్తరంగా మధ్య బర్మాపైకివస్తూండే దాటిఇప్పుడు కొంత ఆగింది. మొగాంగ్ లోయలో పురోగమిస్తూన్న సేనలకు విపరీత అకాలవర్షాలు ఎదురుపడినవి. ఈ రంగంలోకూడా జపానుసేనల కేంద్రీకరణం ఉన్నది. ఈరంగంలో వాకాంగ్ అనేపట్టణాన్ని మనవారు పట్టుకొన్నారు. అరకాన్ రంగములో జపానువారి ప్రతిఘటన తీవ్రమౌతూన్నది. మాయూపర్వత శ్రేణియొద్ద మాంగుడా - బుతిడాంగురోడ్డు దగ్గిర ప్రతిఘటన అధికంగా ఉన్నది. ఈ జరిగే యుద్ధానికి ప్రకృతి కష్టాలు అధికంగా ఉండడంచేత యుద్ధగమనం అన్నిప్రాంతాలలోను మందంగా నడుస్తూన్నది.

### రష్యా యుద్ధం

మిత్రమండలివారికి ఆహ్లాదకరంగా ఉండే రంగం రష్యా యుద్ధక్షేత్రమే. రష్యనులు ఏకధాటిగా సాగిపోతున్నారు. నల్లసముద్రపు రేవుపట్టణం, ఉక్రైను రహదారికేంద్రం, అతినవ చిత్తూరు ఒడెస్సా రష్యనుల వశమైంది. 2½ సంవత్సరాలుగా జర్మను అధికారంలో ఉండి ఇప్పటికి రష్యనుల వశమైంది. అప్పుడు జర్మనుల వశమవడానికి 2 నెలలు పట్టింది. అక్టోబరు 17 తేదీ ఆక్టోబరు 1941 లో రష్యనులు దీన్ని ఖాళీచేసినారు. అప్పట్లో ఈముట్టడియందు రుమేనియా సేనలు అసంఖ్యాకంగా పనిచేసినవి. ఇప్పుడు తిరుగా ఈ పట్టణం రష్యనుల వశమవడం వల్లనున్నూ, దీని తోడాటు నికోలెవ్ పట్టణంకూడా లొంగడంవల్లనున్నూ క్రిమియాలోని సెబాస్టపోల్ నావికాశ్రయానికి తీవ్రపు ముప్పువున్నదని తెలుస్తూవున్నది. ఇదిగాక పెరికోపెనకు 8 మైళ్ల దక్షిణంలోని ఆర్మ్యాన్స్క్ అనే పట్టణాన్నికూడా రష్యనులు పట్టుకొన్నారు. అట్లే క్రిమియాలోని కెర్చ్‌ని పట్టుకొన్నారు. ఇక రుమేనియాగుండా రష్యనుల దండయాత్రకు మార్గం ఏర్పడింది. రుమేనియాలో రాస్కూట్సు ముఖద్వారానికి 80 మైళ్ల దూరంలో ఇప్పుడు రష్యను సేనలున్నవి. కార్పేథియన్ పర్వతప్రాంతాలను చేరితున్నవి. ఇక క్రమంగా ట్రాన్సిల్వేనియాలోనికి రష్యనులు దారితీయవచ్చును. ఈ ప్రయత్నఫలితంగా రుమేనియా యుద్ధంలోనుండి విరమించుకోవలసి వస్తుందేమో. ఈవేసవిలో రష్యనుల ముఖ్యదండయాత్ర పోలాండుగుండా జరుగుతుందని అందరూ అనుకొంటున్నారు.

### రెండవ యుద్ధరంగం

చర్చిల్ ప్రధాని చెప్పిన రెండవ యుద్ధరంగం ముహూర్తం ఇంతవరకూ ఆసన్నంకాలేదు. జర్మనులుమాత్రం ఈ విషయంలో ఏమరకుండా ఉన్నారు. ఫ్లాండర్సును నీటితో ముంచివేయడానికి కూడా ప్రయత్నాలుచేశారు. ఇటలీలో మిత్రమండలి ప్రయత్నాలను ఎంతమాత్రం సాగనియ్యకుండా చేశారు. యూరోపులోనికి మిత్రమండలి సేనలకు ఎంతమాత్రమైనా కాలుపెట్టడానికి అవకాశం ఇవ్వకూడదని వీరి సంకల్పం. యునైటెడ్ అమెరికా కార్యదర్శి కార్డెల్‌హల్ విదేశ రాజ్యాంగ వ్యవహారాలవల్ల అమెరికా వైఖరిని వివరపరుస్తూ యూరోపులోని తటస్థరాజ్యాలు శత్రువునకు సహాయం ఎంతమాత్రమూ చేయకూడదనిన్నీ, యూరపులోని చిన్నరాజ్యాల స్వాతంత్ర్య స్థాపనకు తాను పూర్తి అసక్తి అన్నారు. దీనివల్ల యూరోపు వ్యవహారాల్లో తమజోక్యం అధికంగా ఉంటుందని యూహన సూచనయేమో! ఇప్పటికీ యూరోపులో జర్మనీకి సహాయంచేస్తున్న టర్కీ, స్పెయిను, పోర్చుగల్‌లకు వీళ్లు యుద్ధసామగ్రి ఇస్తున్నారు. ఇర్లండుమాత్రం ఇంకా జర్మను రాయబారవర్గాన్ని డబ్లిన్‌లోనే ఉంచుకొనియుంది. [12-4-44.]

# లోకాభి రామాయణం

చండీ జగన్నాథం

ఫాసిస్టు మహాపాపంలో ఒకడై భయంకర ఘోర వినాశనాలే వర్తించిన బడోలియో (గవల కడు) తో నేడు ఫాసిస్టువిరోధులలో అగ్రేసరులకు పొత్తు కుదిరింది.

రాజకీయ ప్రజాతంత్రం బూటకం. ఆర్థిక న్యాయం, సమత గలిగిన సాంఘిక ప్రజాతంత్రమే వాంఛనీయమని మొన్న మొన్నటివరకు చాటినవారికి నేడు రాజరికంపట్ల సానుభూతి గలిగింది.

ఇటలీ రాజరికం అట్లే వుండవచ్చు.

అబిస్సీనియా హంతకుడు పాలనాధికారం చెలాయిస్తూనే వుండవచ్చును!

నిన్న మొన్నటివరకు వారు నాజీపక్షపాతులుగావచ్చుగాక! నేడు ఫాసిస్టులను ఎదిరిస్తామని వారంటున్నారు గనక జర్మనీకి ఎదురుపార్టీగా అందరం కలసి పనిచేయవలసిందే. పూర్వపు నాజీ పక్షపాతులే నేడు జర్మనీవిరోధుల శక్తులను నడిపించడం శ్లాఘ్యంగా వుండదా?

ఇదీ ఇటలీ కమ్యూనిస్టుల వైఖరి.

ఈ పార్టీనాయకుణ్ణి మాస్కోలో తయారుచేసి పంపారు. 17 ఏండ్లు రష్యాలో ప్రవాసం అనుభవించి వారంక్రితమే ఎర్కోలి (ఇటలీ కమ్యూనిస్టు పార్టీనాయకుడు) ఇటలీ వచ్చాడు.

రాగానే ఒక ప్రకటనలో పైని మేము నివేదించిన అంశములను తెలియపరచినారు.

ఇటలీలోని ఇతర ప్రజాపక్షములు ఎర్కోలి సూచనలకు సుముఖంగా లేవని వినికిడి.

మాస్కో చెప్పినట్లు కమ్యూనిస్టులకు చేయక తప్పదు. కాని ఇతర ప్రజాపక్షములకు మాస్కో మాట ఆమోదం కావలసిన అగత్యమేమున్నది?

• • •

కోమింటార్న్ (అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ) రద్దుకాగానే ప్రపంచంలో రష్యా ప్రాబల్యానికి భవిష్యత్తులేదని భావించినవారు చాల పొరపడినారని రుజువుచేసేందుకు ఇంతకన్న సాక్ష్యం ఇంకేమి కావలెను?

కోమింటార్న్ వుంటే ఇటువంటి చేష్టలకు గొప్ప అడ్డంకి. దాని అంతర్జాతీయ సామ్యవాద తత్వానికీ, రష్యా జాతీయప్రభుత్వ ప్రాబల్య విస్తరణకోరికకీ వైరుధ్యం ఏర్పడవచ్చును.

అందుకే స్టాలిన్ ఆ పీడ వదిలించుకొన్నాడు. వదిలించుకోవడంలో బ్రిటన్, అమెరికాలు హర్షధ్వనులు చేసేటట్లు చేశాడు. 'స్వామికార్యం, స్వకార్యం' రెండూ పూర్తియైనవి.

• • •

కోమింటార్న్ తనకు అడ్డంకి కాగలదని 1937-38 లో నుంచీ స్టాలిను యోచనగలడు. డిమిత్రావుకూడా చాలా సంకటంలోపడినాడప్పుడు. స్టాలిన్ కోమింటార్న్‌మాట వినడానికి నిరాకరించాడు. తనమాటనే కోమింటార్న్ వినాలనే లెక్కలోకి వచ్చాడు. ఎదురుమాట చెప్పినా, డిమిత్రావ్ తల మెడమీద నిల్వదు. అందువల్ల తెలివైనవాడు గనక అతడు గమ్మునుండి ఉరకున్నాడు.

రష్యాలో "కుట్రదారులను" ట్రాట్స్కీ అనుచరులను వేలకొలది మందిని యమపురికిపంపించిన రోజులవి. అందరిపైన స్టాలినుకు అనుమానమే. ముఖ్యంగా విదేశీయ కమ్యూనిస్టులంటే మరీ అనుమానంగా వుండేది. విదేశీయ పత్రికలవాళ్లన్నా, రచయితలన్నా కుట్రదారుల పట్టికలో చేర్చదగినవారనే అప్పట్లో రష్యా ప్రభుత్వపు వారి అభిప్రాయం.

చాలమంది విదేశీయ కమ్యూనిస్టులు చల్లగా స్వదేశాలకువెళ్లి చేరుకుని ప్రాణాలు దక్కించుకున్నారు.

• • •

ఆ రోజులలోనే డిమిత్రావు, యాయిస్ పిపర్‌గారల మధ్య ఒకవింత సంభాషణజరిగింది.

దేశంలో హింసాకాండను నడిపిస్తున్నా, స్పెయినుకు మాత్రం రష్యా సహాయంచేస్తూనే-వుండేది.

—కొంచెం ఉంది పేజీలో.

13-4-44 నుండి



వినాయక్ లో

## పైగామ్

సాధనబోసు — సురేంద్ర
ప్రతిమాదేవి — అనిల్‌కుమార్

●

తెలుగుపిలుములు చూచిచూచి విసుగెత్తింది. ఇన్నాళ్ళకైనా వినాయక్‌టాకీసువారు హిందీచిత్రం వస్తుందంటే జనంతటుకుపులోని ఆనందాన్ని యిస్తుందన్నమాట.

*Veriety is the spice of life*

# జమీన్ రైతు

14—4—44

## యు. పి. ఆదర్శం

జైల్లుబయటి యు. పి. కాంగ్రెస్ నాయకులు మార్చి 15 తేదీ అలహాబాదులో సమావేశమై, బయటవున్న కాంగ్రెసువాదులకు కొన్ని ముఖ్యమైనసూచనలుచేశారు.

గాంధీజీ నాయకత్వమునందు సంపూర్ణ విశ్వాసమును ప్రకటించినమీదట, ముస్లింలీగు దృష్టిని 1942 ఏప్రిల్ 21 తేదీ వర్కింగు కమిటీ తీర్మానముపంకకు ఆకర్షించారు.

ఆ తీర్మానంలో రాష్ట్రాలకు స్వయంనిర్ణయాధికారం వుంటుందని, ఏరాష్ట్రమునుగూడ, దానికి యిష్టంలేనిదే, బలవంతంగా ఫెడరేషన్‌లో చేర్చుకోవటం జరగదని స్పష్టీకరించబడింది.

కాంగ్రెసువాదులు ప్రజలకు కూడు, గుడ్డ చేకూర్చువిషయంలో, అన్ని పక్షముల సహకారం తీసుకొని పనిచేయాలని సూచించారు.

ఖద్దరుఉత్పత్తి విషయమై చురుకుగా పనిచేసి, గుడ్డలకరువు పోగొట్టుటకు కృషి చేయాలని కోరినారు.

రాజకీయవిషయముల గురించి "ప్రస్తుత పరిస్థితులలో వీలున్నంతవరకు కాంగ్రెసు పాలసీని ప్రచారంచెయ్యాలి" అని హెచ్చరించారు.

ఈవిధంగా యు. పి. నాయకులు కాంగ్రెసువాదుల నుద్బోధించి, ప్రజారంగంలో పనిచేయుమార్గం సూచించినందుకు వారికి మా ధన్యవాదాలు.

"కాంగ్రెసుపాలసీయే మా పాలసీ" అని కమ్యూనిస్టులు ప్రజలను మోసగించుచున్న యీ సమయంలో "ఆగస్టుతీర్మానంలో స్పష్టపరచబడిన" కాంగ్రెసు పాలసీని వీలైనంతవరకు ప్రచారంచేయాలనిసూచించటం కమ్యూనిస్టుల మాయలమారిప్రచారమును బట్టబయలు చేయుటయేయగును.

ఇదే విధంగానే జైల్బయటవున్న అన్ని రాష్ట్రముల కాంగ్రెస్ నాయకులు, ఆయా రాష్ట్రములలోసమావేశమై వర్కరులకుమార్గం చూపుదురుగాక యని ఆశించుచున్నాము.

మన రాష్ట్రములో జాతీయోద్యమానుసరులగు జాతీయ విద్యార్థి, యువజన, రైతు నాయకులను "కాంగ్రెసు పేరుతో బూటకపు నాటకం" ఆడుతూన్న కమ్యూనిస్టులు పంచమాంగదళం అని పేరుపెట్టి, జాతీయశక్తులలో ఒకరిపై ఒకరికి అనుమానాలు, పరస్పర విభేధాలు సృష్టించి, జాతీయోద్యమ విచ్ఛిత్తికై రహస్యంగా కుట్రలు పన్నుచున్నారు.

ఈ కుతంత్రమును నాయకులు ఛేదించి జాతీయ మార్గము చూపనిచో, మన చేతులతో మనమే కాంగ్రెసుకు గొప్ప ప్రమాదం చేకూర్చినవారమౌతాము.

కావున మన రాష్ట్ర నాయకులు వెంటనే ఈ విపత్తునుగుర్తించి, యు. పి. వారివలెనే జాతీయోద్యమశక్తుల నైక్యపరచి, మహాత్ముడు చూపిన శాంతిమార్గమును పునరుద్ఘాటించవలెనని కోరుచున్నాము.

శ్రీ కాశీశ్వరరావు, గోపాలరెడ్డి, వెంకటప్పయ్యపంతులు, కల్లూరు చంద్రమౌళిగారు మున్నగు నాయకులు ఈవిషయంలో శ్రద్ధ వహించవలెనని మా ప్రత్యేక వినతి.

# * విమర్శాతరంగాలు *

హరిసర్వోత్తమరావుగారి షష్టిపూర్తి మహోత్సవ సభకు బెజవాడ రామచంద్రారెడ్డిగార్ని అధ్యక్షులుగా వరించడం బాగానేవుంది. కాని రావుగారి ప్రథమ రాజకీయ జీవితాన్ని తడవాలంటే పాపం! రెడ్డిగారి గుండె దడదడ కొట్టుకుంటుందేమోనే అనేదే మావిచారం.

• • •

అల్లాడి కృష్ణస్వామయ్యపంతులు 15 సం॥ లు ఉపభోగించి వదలిన అడ్వొకేట్ జనరల్ పదవిని మన తెనుగువాడు, తరుణ వయస్కుడు, పాకాల రాజమన్నారుగారికి యివ్వడం ఉచితంగానే ఉంది. మన గోపాలరెడ్డి ఆనాడు హిందూదేశానికంతటికీ లేత మంత్రిగా ఏలా వచ్చాడో, అలానే యీ దినం రాజమన్నారుగారుగూడ భారతదేశానికంతటికీ లేత అడ్వొకేటు జనరల్‌గా వచ్చినందుకు మా కంగ్రాట్యులేషన్సు.

నెల్లూరుజిల్లా, నాయుడుపేట ఎరగడా, పుదూరు గ్రామ వాస్తవ్యులు, బ్రాహ్మణ, భూస్థితి, అల్లాడి ఏకాంబరశాస్త్రిగారి కుమారుడు అల్లాడి కృష్ణస్వామయ్యగారిని మండలవాసులు కోరేదేమనగా - తాము త్వరలో రిటైర్‌అయి నెల్లూరులో ఎన్నో సంస్థలు నిర్వాహకపతులులేక ఏడుస్తున్నవి. వాటిని ఉద్ధరించి శాశ్వత కీర్తి బడయమనీ, స్థానికాభిమానం చూపమనీ కోరుతున్నారు.

ఉభయకుశలం తర్వాత:— మొన్న టి. రాజమన్నారుగారి అభినందనసభలో హేమా హేమీలు వేపా రామేశం, సోమయ్యపంతులు, కొత్త వెడ్డి కొడుకు రాజమన్నారుగారలు ముచ్చటగా తెనుగులో మాట్లాడడం, ఆంగ్లవ్యామోహితులకు చెంపపెట్టుగా వుంది. ఈమధ్య నెల్లూర్లో జరిగిన ఏనుగు రాఘవరెడ్డిగారి సంతాపసభలో గోపాలరెడ్డిగారొక్కరే తెనుగులో మాట్లాడింది. తక్కిన ఒవ్వేటి, సాని కొమ్ము, అక్కరాజులంతా తెల్లా జడ్జీకార్తీకరాజుగారి ప్రీత్యర్థం యింగ్లీషులో ఒల్లగుడ్డి మాట్లాడిన వీరాధివీరులే. ఈ తిక్క దుర్వ్యామోహానికి ఆ దొరగూడ లోపల నవ్వుతునే వుంటాడనుకుంటాం. తెనుగువారు ఇకనైనా యీనగుబాట్లకు గురికావలదని మా బంగారు ప్రార్థన.

• • •

కీమలోపార్లమెంటు ఎన్నికలలోఇండియా మంత్రి అమెరీకి పోటీగాపనిచేయుచు డాక్టర్ ధనీరాంపేక్ గారు నిలుస్తారట. వెంకటగిరి రాజాకు పోటీగావెను మాన్యనాయుడుగారు నిల్చినట్లు. వ్యక్తుల ఉపమానమే గాదుగెలుపుయొక్క ఉపమానంగూడా సరిపోవాలనే మన వాంఛ.

• • •

వంగోలు ఆబోతుజాతి అభ్యుదయార్థం సాలుకు 50 దూడల కాని 2 యేళ్ళవరకు గుంటూరు 'లాము' వ్యవసాయకేంద్రంలోపెంచి తర్వాత రైతులకుగాని, స్థానికసంస్థలకుగాని అమ్ముటకు నిశ్చయించి యిందుకు యీసంవత్సరానికి ప్రభుత్వం రు 18516 లను మంజూరుచేసింది. "గోబ్రాహ్మణేభ్య శుభమస్తు నిత్యం" అన్నారు కొంత రామమూర్తిపంతులు. మిలిటరీ కారణంగానయినా ప్రభుత్వానికి వివేకోదయమై గోవుల విషయంలో శ్రద్ధచూపుకుంటున్నారని మనం అర్థం చేసుకోవాలె. 'దాహం వున్నప్పుడు బావిత్రవ్వ' దమన్నమాట.

—




### స్టాండర్డుగుడ్డ:

25—2—44 జమీన్‌రైతులో టవునులో స్టాండర్డు గుడ్డల షాపులలో గుడ్డలేదనే మొదలైన విషయాలు వ్రాయబడినవి. దానికి సమాధానముగా నెల్లూరు తహశీల్‌దారుగారు ఈక్రింది సమాధానమును పంపుచున్నారు.

"27 అం. వెడల్పుగల పొక్కాగుడ్డ బొంబై డైయింగు కంపెనీవారిది చాలాస్టాకువుంది. స్వదేశీ మిల్లువారి చీరలు మేయరుసాహెబ్ కంపెనీవారి 40 అం. వెడల్పు ధోవతులు చాలా వున్నాయి.

మొదటినుండి స్టాండర్డుగుడ్డ జిల్లాకోటా అంతా నెల్లూరు దుకాణాలద్వారానే అమ్మబడుచూవుంది. కాని పల్లెటూరి ప్రజలకు అందుబాటులో వుండాలనే ఉద్దేశంతో ఆత్మకూరు, ఉదయగిరి, రాపూరు, కోవూరు, గూడూరు, పొదిలి, కందుకూరు, కనిగిరి, వెంకటగిరి, సూళ్లూరుపేటలలోను, ఇటీవల ఇందుకూరుపేట, మైపాడు, గ్రామాలలోను, స్టాండర్డుగుడ్డల షాపులు ప్రారంభించబడినవి. త్వరలో ముత్తుకూరులోగూడ ఒక షాపు ప్రారంభించబడును. అందువల్ల నెల్లూరుటవును కోటామాత్రమే యిక్కడి దుకాణాలలో కనిపించుతుంది.

టవునులో ఖర్చయిపోయిన, అందరు కోరే రకం గుడ్డ త్వరలో స్టాకురాగానే తిరుగా టవునుకు సరఫరా చేయబడును. కొత్తస్టాకు జిల్లా కోటాను టెక్స్‌టయిల్ కమీషనర్ నిర్ణయించారు గూడా. ఇంతవరకు నెల్లూరుకు రానటువంటి మేలురకంగుడ్డలకు ఆర్డర్లు ఇవ్వబడినవి."

ఈ సమాధానము బాగానేవున్నది. ఇతర తాలూకాల్లోగూడా డిపోలు పెట్టడం, పల్లెటూళ్లకు అందుబాటులోవుంచడం మంచివిషయమే. అయితే నెల్లూరు కొనుదాలు ఒక్కటవునుకు మాత్రమేకాదు. నెల్లూరు కోవూరు తాలూకా పల్లెటూళ్ల పేదప్రజలకు గూడా యెక్కువగా ఉపయోగపడుతున్నవి. సామాన్యులకు ఉపకరించు చాలా రకాలగుడ్డ స్టాకులోలేదు. ధోవతులు మనరాష్ట్రానికి సరిపడే రకం రావడంలేదు. వాటికి ప్రత్యేకంగా ఆర్డరుయిస్తే బాగుంటుంది. వెనుకటికంటే టవును కోటా తగ్గించేయడంల గిట్టుబాటుగాకపోతే దుకాణదారులతో సంప్రదించి వారు యిష్టపడేయెడల కొన్ని దుకాణాలు తగ్గించడంమంచిదేమో యోచించవలెను.

### కాలేజి కమిటీ.

కమిటీ:— పాతవిద్యార్థి సంఘ ఎన్నికలు యీమాటు కమిటీవారే జరుపుతున్నారు. కొత్త కమిటీ ఏర్పడేవరకు పాతకమిటీ వస్తుగ్రేడు కాలేజి వ్యవహారంలో జోక్యం పుచ్చుకోకూడదనే వేదాంతాచారిగారివాదం. అది నచ్చేమోగాని. కావున పాతకమిటీ వెంటనే రాజీనామా యివ్వవలసివుంటుంది. అప్పుడే దశరథరామిరెడ్డిగారు రాజీనామా యిచ్చారుగూడ. యీకారణంలో వస్తుగ్రేడు కాలేజికి వచ్చి ఏర్పడేయెడల ఎలెక్షను జరిపేవ్యక్తి దప్ప తక్కినవారందరు వెంటనే రాజీనామాలివ్వడం మంచిది.

పాత విద్యార్థిసంఘము:— పాతకమిటీ లిస్టు రిజిస్ట్రారు వారికిచ్చాము. మాకమిటీనే అంగీకరించారు అని కా. రా. నాదంగారు అంటారు. కొత్తకమిటీవారు మేముగూడ పాలిస్టుయిచ్చాము మా కమిటీనే అంగీకరించారు అని ఆ. నా. స్వామి అంటారు. చూడబోతే రెండూ హుళక్కే. ఇంతా రిజిస్ట్రారుగారు వీరిద్దరిలిస్టులు ఫయిల్ చేసుకున్నారు. కాబట్టి రిజిస్ట్రారువారి ఆఫీసులో రెండు లిస్టులు పదిలంగా సమానహోదాతో నిద్రపోతున్నా వన్నమాట.

## పంచాంగస్వీకరణ.

శ్రీ విమ్మగడ్డ వెంకటశివరామబ్రహ్మ శాస్త్రిగారి తారణ పంచాంగమును చూచితిని. గణితము ఉత్తరాంధ్ర దేశమునకు చేయంబడిన పంచాంగములతో సమానమై గణితసామ్యము కలిగియున్నది. తిథి, ప్రకారి నిర్ణయములు చక్కగనున్నవి.

గురువారము - జ్యేష్ఠ బ ౧౪ (19 జూన్) గురు సింహప్రవేశము, గో దా వ రి పుష్కరారంభము. కుప్పావారి పంచాంగములో జ్యేష్ఠ శు ౪ ఆ (26 మే) సింహగురుప్రవేశము-గో-పుష్కరము.

గౌరి పెద్దివారి పంగ ఆషాడ శు ౩ (23 జూన్) సింహగురు ప్రవేశ పుష్కరారంభము.

సింహగురు ప్రవేశ పుష్కరారంభము.

ఇది కరపమండల ప్రాంతములో చేయబడినది. ప్రాచీనకాలమందు పేర్వడసిన శ్రీ విమ్మగడ్డ వెంకటనరసింహసిద్ధాన్తిగారు నెల్లూరుమండలవాసి (ఒంగోలు తాలూకా).

గోదావరీ పుష్కరనిర్ణయమువందు తిరువాసులేమి చేతులో చూడవలెను.

పంచాంగత్రయమందును కుజాది గ్రహచారములు కొంతవైషమ్యముగనున్నవి. అవి వారివారి గురు సాంప్రదాయ గ్రంథములవలన వచ్చినవైయున్నవి.

చారములు : ఆ త్రమయోదియములు పరీక్షించినంగాని తెలియుటవీలుపడు. పంటరాగము - వర్ష యోగాములు చూచియే వ్రాసియున్నవారు.

మొదలి రామకృష్ణసిద్ధాన్తి,
హోరావిలాస్, నెల్లూరు.

• • •

## ఈ ముహూర్తములలో పెండ్లిండ్లు చేయరాదు.

—మొదలి రామకృష్ణ సిద్ధాన్తిగారు
హోరావిలాస్, నెల్లూరు.

ఈ వైశాఖ బహుళ చవితి మొదలు అనగా ఏప్రేల్‌నెల 26, 27, 28, 29 తేదులందు, మృగశిర పునర్వసు-పుష్యమిలందు కొందరు వివాహ ముహూర్తములు నిర్ణయించినట్లును, ఆ ముహూర్తములు సరిగా వున్నవా లేవా? అని చాలామందివచ్చి నన్ను అడుగుచున్నారు.

ఆ నక్షత్రములందు శని-అంగారక-రాహువులు క్రమముగ కలరు. కావున సగ్రహదోషము: పాపాక్రాంత నక్షత్రదోషము కలుగుచున్నవి. వీనికి పరిహారముగూడలేదు. శాస్త్రప్రకారము యీ ముహూర్తములలో వివాహములు చేయరాదు.

### బొగ్గులు కట్టెలు

7 బొగ్గులు డిపోలు ఓపెన్‌జేశామన్నారు, మూతబోతే 6 అమల్లో వున్నవి. కాని ఏ మాత్రం చాలడంలేదు.

కట్టెల కథ యింకా సక్రమమైన పనిలేదు. సమృద్ధిగా నిల్వలు కానియెడల కట్టెలకుగూడా రేషనింగు పెట్టడమే బాగుంటుంది.

### బజారు

| | కో. ఆ. స్టోరురేటు. | బజారు. ధర. |
|---|---|---|
| చింతపండు | 0—11—6 | 0—15—0 |
| దేశ మిరపకాయలు | 1—12—0 | 2— 0—0 |
| ఉప్పు శేరు 1 కి | 0— 2—0 | 0— 2—3 |
| వెనగనూనె వీ 1 కి | 1— 4—0 | 1— 6—0 |
| పాత బియ్యం శే 1 కి | 0— 4—2 | 0— 5—4 |

కావున స్టోరులలోనే కొనుక్కోవడం మంచిది. చింతపండు మాత్రం స్టోరులో అయిపోయింది.

గ్లాకోస్

గ్లాకోస్ బజారులో యెక్కడా కంట్రోలు ధరకు దొరకటంలేదు. దొంగ మార్కెటులో పౌను 4 రూ.కు రహస్యంగా అమ్ముతున్నారు. కొన్నవారు బయటపెట్టకుంటే పల్లెక్కు ద్రోహం చెయ్యటమేగాక దొంగమార్కెటును వృద్ధిచేయుట మౌతుంది.

కావలి కో. ఆ. స్టోరుకు మాత్రం గ్లాకోసు సప్లయివుంది. నెల్లూరు పట్టణప్రాసిక్యూటరుకు గ్లాకోస్

(కొరవ 6 వ పేజీ చూడుడు.)

యుద్ధంలో—

# స్టాలిన్ యెత్తుగడ: కమ్యూనిష్టుల గుండెదడ

6 —కోలనార్

మనం యుద్ధంలో చేరకముందే, మన యిరోపీయ మిత్రులందరూ, యుద్ధానంతరం పూర్వపు సామ్రాజ్య భోగాల ననుభవించాలను తమ ఆశయాన్ని ప్రకటించారు. ఆ ప్రకటనను ఉపసంహరింపబడాలను షరతులేకుండా మనం యుద్ధంలో చేరాము అంటే మన యుద్ధాశయములు ఐరోపీయ సామ్రాజ్యవాద పెత్తనం చిరస్థాయియగునట్లు చేయటమే.

—డీ మా రీ బెస్స్.

1943 డిశెంబరులో, అమెరికా యుద్ధాశయాలను గురించి దాపరికమనేది లేకుండా యదార్థమునుబయటపెడ్తూ, విఖ్యాత అమెరికన్ రచయిత డీమారీబెస్స్ "సాటర్‌డే ఈవినింగ్‌పోస్టు" అను న్యూయార్కు పత్రికలో వ్రాసిన మాటలివి.

ఈ మాటలు అమెరికా యుద్ధాశయాలేమిటో, యుద్ధానంతరం ఏర్పడనున్న నూతన వ్యవస్థరూపం యెలావుంటుందో లోకజ్ఞానం గలవారందరికీ, అద్దంలోని ప్రతిబింబంలాగా కన్పడునట్లుజేస్తాయి.

## పూర్వవైభవం కావాలిట!

యుద్ధంలోచేరింద మొదలు, యీనాటివరకు గూడ ఫ్రెంచి, డచ్, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ యుద్ధాశయాలు గురించి చెప్తూ ప్రతివారూ యుద్ధానంతరం వెనుకటి లాగానే, తమ సామ్రాజ్యాలు తిరిగి తమ క్రిందకే వస్తాయని, వచ్చితీరాలని, అవి సాధించుకోవటానికే యుద్ధంలో చేరామని అంటూ వచ్చారు.

లండనులో తలదాచుకున్న డచ్ ప్రధాని మళ్లీ డచ్ యీస్టిండీసును తమ క్రిందేవుంచుకోవాలను ఆశను, ఆతురతను కన్పరుస్తున్నాడు. ఫ్రెంచి జాతీయ విముక్తి సంఘంవారు లెబనాన్ వ్యవహారంలో తమరంగును బయటపెట్టారు. చేసినవాగ్దానం చెల్లించుకోవలసియుండి లెబనానుకు స్వాతంత్ర్యం యివ్వటం విషయంలో పీటలైనన్ని పేచీలు పెట్టారు. బ్రిటన్, అమెరికాలు జోక్యం కల్పించుకొనకపోయివున్నట్లయితే లెబనాన్ యీనాడు యీ విధంగా వుండేదిది కాదేమో అనుమాటను కాదనలేము.

## ధార్మిక చింత

కాని అమెరికా, బ్రిటనులు యీ దేశానికి స్వాతంత్ర్యము యిప్పించు విషయంలో అంతవుదారత్వం యెట్లు ప్రదర్శించ గల్గాయి? అనే ప్రశ్నవస్తుంది. ఈ ప్రశ్నకు ఏమాత్రం ప్రపంచ జ్ఞానంవున్నవారయినా, జవాబు చెప్పగలరు: ఆదేశాల జోక్యం కల్పించుకోవటం ధార్మిక గుణంతోకాదని ఘంటాపథంగా చెప్పగలం. పాడినదేశాలకు స్వాతంత్ర్యం యివ్వాలనే ధార్మిక చింత బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులకు యేకోశానయినా వుండేట్లయితే బ్రిటన్ క్రింద తరతరాలుగా దాసినత్వం అనుభవిస్తున్న భారతదేశముకు స్వాతంత్ర్యం యేల యివ్వరు? బర్మాకు, యితర జపాన్ ఆక్రమిత మాజీ బ్రిటిష్ పాడినదేశాలకు, యుద్ధానంతరం స్వాతంత్ర్యంయిస్తామని బ్రిటిషుసామ్రాజ్యవాదులు ఒక మాట అయినా అనలేదంటే వారికి ధార్మిక చింత యేకోశానాలేదనే తేలుతుంది!

## తమదిగాకపోతే సరి

ఇకపోతే లెబనాన్ విషయంలో యీ పెద్ద సామ్రాజ్యవాదులు ఏలజోక్యం కల్పించుకున్నారు? ఫ్రెంచి సామ్రాజ్యం పెంపొందటం అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు గిట్టదు. ఈ విషయం దక్షిణాఫ్రికా నాయకుడు ఫీల్డుమార్షల్ స్మట్స్ "కావి పరిస్థితులు" గురించి బ్రిటిష్ పార్లమెంటు పద్యులకు వుపన్యసిస్తూ బయటపెట్టాడు. "యుద్ధానంతరం ఫ్రాన్సు పూర్వపుటౌన్నత్యంతో బయటపడక, బలహీనపడిన దేశంగా వుండిపోతుంది" అను ఆయన మాటలు పైభావముకు బలమిస్తాయి. (యుద్ధానంతరం అయితే గియితే చర్చిల్ రాజకీయాలనుంచి విరమించితే యీయన్ను పిల్పుకొచ్చుకొని, బ్రిటిష్ ప్రధానమంత్రిత్వం కట్టిపెట్టాలని యిప్పటినుంచే ఆలోచనలు బయలుదేరాయిగూడ.)

## స్వలాభంగూడవుంది

లెబనానుకు స్వాతంత్ర్యం యిచ్చినంతమాత్రాన తమకేమీ పోకపోగా, తమతో పోటీగా పైకివస్తుందని భయపడుతూన్న ఫ్రెంచి సామ్రాజ్యం బలహీనపడుతుంది గూడ! అంతేగాదు అమెరికా ధనికులకు అర్థికంగా లెబనాన్ స్వాతంత్ర్యం లాభసాటి బేరంగూడ. కోట్ల కొలది డాలర్ల విలువగల యంత్ర సామాగ్రిని తమ యిష్టమొచ్చిన ధరలకు స్వతంత్ర లెబనానుకు అంటగట్టి, దానికిబదులుగా తమ యిష్టమొచ్చిన ధరకు, ముడి సరుకులను కొనుగోలు చేయవచ్చునను దురాశ అమెరికా, బ్రిటిష్‌ధనికవాదులకుంది. ఆపాటి ప్రతిఫలంమేము కోరగూడదా అని స్వతంత్ర లెబనానును లొంగదీయరని యెవరన గలరు?

## మనస్తత్వం ప్రధానం

నిజంగా మిత్రయుద్ధ ఆశయాల పవిత్రత ప్రకటితం గావాలంటే, అమెరికా, బ్రిటనుల మనస్తత్వాలలో మార్పురావాలి. అది లేనంతవరకు "యుద్ధాశయములవన" యేమిటో అర్థం చేసుకోలేనంతటి అవివేకంలో పడిపోవటాలం.

యుద్ధాశయములు, యుద్ధానంతర పునర్నిర్మాణము ఒక్క తడవతో ప్రారంభమయ్యేవి గావు. యుద్ధ నాయకులు యుద్ధకాలములో జరుపువర్యలే వాటికి పునాది అను విషయం మరవరాదు!

## ఆఫ్రికా విషయం!

ఆఫ్రికా ఆక్రమణ అయిపోయి సంవత్సరమయింది, మొరాకో, లిబియాదేశాలకు స్వాతంత్ర్యంయిచ్చారా? అట్లాంటిక్ ప్రణాళికవాటికి అన్వయింపజేశారా? చేస్తామని హామీ అయినయిచ్చారా? యుద్ధానంతర వ్యవస్థను ఊహించుకోవటానికి అంతకన్న యింకేమి గావాలి? అట్లాంటిక్ సూత్రాలను అంగీకరించిన మార్షల్ స్టాలిన్ యేమైనా యీ విషయంలో నోరు మెదల్చాడా! సోదరమిత్ర నాయకులపై వత్తిడి తేగల్గాడా? పెద్దపెద్ద రాజకీయ మార్పులు యుద్ధకాలంలో అసంభవమగుట వల్లనే, ఆ పని జరగలేదని ఆఫ్రికాలో సామ్రాజ్యవాదుల యీ చర్యను సమర్థించగలరా? అది అసంభవం. చావు బ్రదుకుల మధ్య యీదులాడుతూన్న యీ సమయంలోనే రష్యాలో బ్రహ్మాండమైన రాజ్యాంగమార్పు అమలు జరుపగల్గిన స్టాలిన్, ఆఫ్రికా విషయంలో 'మూగనోము' పట్టటకు హేతువేమి? ఇటలీలో, అబిసీనియాపాలిటి దుశ్శాసనుడో, దుర్యోధనుడో అనబడిన పర్చి ఫాసిస్టు అగు బదోలియో ప్రభుత్వాన్ని గుర్తిం చాడు: రాజరికమును గుర్తించాడు: ఇవన్నీ యేమి సూచిస్తాయి.

## ఒకరితో నాకేం పని!

ఒకరితో నాకేం పని: "యెవరు యెట్లాపోతే నాకేం. నాదేశం, నా రష్యా, నా ప్రజలు, నా ప్రభుత్వము భద్రంగా వుంటేచాలు" అని స్టాలిన్ సామ్రాజ్యవాదులతో చేతులు గలిపాడు, యుద్ధమను పెద్ద బురదలో దిగిన తర్వాత అంతిమ విజయసాధనకు చేయరాని త్యాగాలను చేశాడు అంటే అరంతా రష్యా శ్రేయస్సుకొరకేగాని – ప్రపంచ పీడిత ప్రజాకోటి అందరి శ్రేయస్సుకు యీపనులు చేశాడని చరిత్ర చెప్పలేదు.

రష్యా దృక్పథంలోను, పీడిత ప్రజాదృక్పథంలోనూ యుద్ధావసరంగా స్టాలిన్‌చేసిన యిలాంటి చర్యల కల్యపరీక్ష ప్రారంభించుదాం. ఆచర్యల వల్ల మన కమ్యూనిస్టులనుసరించు వైఖరి యెలా విప్లవ ప్రతిఘాతకత్వముకు దారితీస్తున్నాయో పరిశీలించుదాం.

---


ఆంధ్రరాష్ట్ర

విద్యార్థి యువజన కాంగ్రెస్

ప్రథమ సమావేశం

మే 9 తేది:

బెజవాడలో జరుగును.

కె. యల్. నరసింహారావు.

సమావేశకర్త (గురజాడ)

(కృష్ణాజిల్లా)


పతిత ప్రజలు—3

# * మాటలు మాత్రం * కోటలు దాటుతాయి!

మూలం:- ఆచార్యరంగారి

అముద్రితాంగ్లగ్రంథం.

అనుసరణ:- కె. యల్. సింహా.

బ్రిటిష్ ప్రభుత్వం తన యుద్ధాశయాలు స్పష్టీకరించాలని ఆందోళనచేసి, భారత జాతీయ కాంగ్రెస్ విఫలమైంది. అదే విధంగా ముస్లింలీగ్ గూడ వ్యర్థప్రయత్నం చేసింది. అందువల్లనే బ్రిటిషు ప్రభుత్వపు యుద్ధ ప్రయత్నాలలో, అన్ని ప్రముఖ రాజకీయ పక్షములు సహకారం నెరపలేకపోయినాయి. తన గడ్డమీదనే బ్రిటిషుసేనలకు అక్షరాజ్య సైన్యాలకు సంకుల సమరం జరుగుతూన్నా (రోమెల్ దండయాత్ర కాలం-1941 లో) యుద్ధంలో బ్రిటిషు ప్రభుత్వముతో చేరుటకు ఈజిప్షియన్ ప్రభుత్వం ఇష్టపడలేదు. ఎందువల్ల? ఈజిప్టు జాతీయ ప్రజాపక్షమగు "వాఫ్డుపార్టీ"ని బ్రిటిష్ ప్రభుత్వం సంతృప్తిపరచలేక పోయింది. ఇట్టి విషయాలలో ఇరాక్ మరొకనిదర్శనం. తమకు సంపూర్ణ స్వాతంత్ర్యము నివ్వనిరాకరించిన బ్రిటిష్ ప్రభుత్వముపై ఇరాక్ ప్రభుత్వం యుద్ధంగూడ చేసింది. చివరకు బ్రిటన్ యింటి ప్రక్కనున్న ఐర్లండుగూడ బ్రిటన్‌తో చేరలేదు. ఎందువల్ల? ఐర్లండును రెండుగా విభజించి, ఐర్లండ్ గసైక్యతకు ఆటంకాలు కల్పిస్తూ, బ్రిటన్ ఆడుతున్న నాటకాన్ని డీ వెలరా మరువ లేకపోయినారు.

న్యూయార్కులోని కారిబియన్ యూనియన్ అధ్యక్షుడు పలవ దేశాలను గురించి ఈవిధంగా అనటం అతిశయోక్తి కాజాలదు.

"ఆర్థికాభివృద్ధికి సంబంధించినంతవరకు, బ్రిటన్ ఆధిపత్యముకంటే, అమెరికా ఆధిపత్యం మెరుగు" అని వెస్టిండీస్ వాసులు అనుకోవటం అసహజంకాదు. కాని పతిత ప్రజలుకోరేది "భర్తల మార్పు" కాదు. వారు కోరేది స్వేచ్ఛ, స్వతంత్ర ప్రభుత్వం కోరుతున్నారు కాని పరాన్నభోజన మనదగు పతిత ప్రజల దోపిడి నంగీకరించరు. మొగుడ్లు మారినా దోపిడి, దౌష్ట్యముందుండి తీరుతాయని వారు తెలుసుకున్నారు.

అమెరికా సంయుక్తరాష్ట్రముల మాట ఏమిటి? అమెరికా అధ్యక్షుడు 'ప్రజాస్వామ్య సూత్రాలను చాటాడు. ఏమిటా చాటింపు? అన్నిదేశాలు స్వతంత్రంగా మనవలెనని, ఏప్రజలనుగూడ మరో ప్రజలు దాసినత్వంలో వుంచరాదని, ప్రతిచోట ప్రజాస్వామ్యము నెలకొల్పబడాలని. 1941 మార్చిలో పతితప్రజల నుత్సాహపరచగల ప్రసంగం చేశాడు, అందులో "ఒక జాతిమీద పెత్తనం వహించి పరిపాలించు అర్హత మరేజాతిగూడ పొందలేదు, పొందజాలదు. విశాలమైన భూభాగంవుండి అమోఘమైన సైనిక సంపత్తి వుండినంతమాత్రాన యితరజాతులను అణగద్రొక్కి ప్రపంచాధిపత్యం వహించాలనే దురాశగల ఏదేశంవల్లనూ ప్రపంచానికి యెట్టి ప్రయోజనమూలేదు." ఎంత చిన్నదైనా స్వతస్సిద్ధమయిన తనజాతీయతను పెంపొందించుకొను హక్కు ప్రతి జాతికీ వుండాలని ఆయన విశ్వాసం.

ఈమాటలన్నీ బాగానేవున్నాయి. అయితే వివిధరంగు జాతులు, పతితప్రజలకు ఎట్టి ఉన్నతస్థితి సంక్రమింప చేయబడును అను విషయం మెందుకు స్పష్టంగా తెలియజేయలేదు: అసంఖ్యాకమగు పతితప్రజల నణగద్రొక్కుచున్న యితర సామ్రాజ్యవాదులతో తాను నేస్తం చేస్తున్న విషయం రూజువెల్టు విస్మరించలేరు: యదార్థంగా పతితప్రజలందరికీ స్వాతంత్ర్యం చేకూర్చు విషయంలో ఆయన పరితప్తులై, అందుకు యుద్ధములో దిగియున్నట్లయితే అందు భారతీయులు, బర్మీయులు, మలయావారు, నీగ్రోలు, చైనీయులు, ఆఫ్రికనుల విషయం ప్రస్తావించి, వారిలో యేవిధమైన అనుమానం లేకుండ జేయవలసియుంటె. రూజువెల్టు అట్టిదేదీ చేయనంతకాలం గత యుద్ధకాలంలో ప్రెసిడెంటు విల్సన్ పెద్దమాటలకు పట్టినగతియే రూజువెల్టు వాక్కులకుగూడ సంప్రాప్తం గాకపోదు.

—కొరవ 6-వ పేజీలో.





కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, ఘర్మవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల పెట్ రూ. 7—0—0.

ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

188 కాకర్లవారివీధి, నెల్లూరు.

నవ యౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణావిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. ధర రు. 1-0-0.

మదనమంజరిఫార్మసీ. వైశాబజారు, మద్రాసు

నెల్లూరు: ఆర్యన్‌ఫార్మసీ, బ్రాంచిలొస్టా

భీమవరము: మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో.,

# నాటకాల పురాణం

చిత్రగుప్తుడు

● ఆత్మకూరు - రామదాసు.

29 తేది రామదాసు నాటకం తమామ్ కుల్లికంపు గొట్టింది.

అందులో ఉత్తమ, మధ్యమ, అధమవర్గాలు:— ఉత్తమంలో కర్ణుడు పెట్లు శంకరరెడ్డి - పులిపాటి గారలున్నూ, మధ్యమంలో దుర్యోధన కాశువల్లిరాతి. మూరిబాలుగారలున్నూ. అధముల్లో అకిరాలా వెల్లం కొండను చేర్చవచ్చు. "మాణవాధీశ్వర మణువు నాలిక" పున్నయ్య మధ్యమ కపీసాలకు నడిమ రకం. వికష్టుడు పరవాలేదు. తక్కినవారు అ గ్రామీణులే.

ఇంతింత మొత్తాలిచ్చి దిగుమతిచేసింది ఈపుచ్చు సరుక్కేనా?

● ఒంగోలు - గయోపాఖ్యానం.

తేది 4 తేదిన. నటవర్గమంతా అ గ్రామస్థులే అంతా 40 ఏండ్లకుపైబడ్డ కుర్రకారు. ఈజన్మకిదే శివరాత్రన్నట్లు వల్లెటూరివారి రెప్పవేయకగదా అనంద పమయం.

● నెల్లూరు - ఇందిర

7 తేది, ఇందిర:— ఇది సాంఘికనాటకం. కొత్తరచన. కవి పురిగండ్ల రామకృష్ణయ్యగారు. ఆంధ్రపత్రి పతిన సాయంత్ర ప్రదర్శనం. కథ పొడుగ్గావున్నందున మ్యాటినీకి (సాయంత్ర ప్రదర్శనకి) తగియుండలేదు.

దొసు: కథలో అతుకులున్నా, రసపుష్టి తక్కువైనా, జిగి కొంచెం లోపించినా, ఇవన్నీ కొంతవరకు సవరించుకోతగినవే. గాన ఈ యువకరచయితకు ప్రోత్సాహమివ్వవలెననే మా ఉద్దేశ్యం.

నటకులంతా సమిష్టిగా చాకచక్యంతో నర్దినీళ్ల నటించారనే నాయభిప్రాయం. సమిష్టిగాదు ఎవరిమట్టుకువారు ప్రత్యేకంగా గూడా చాలా సమర్థతతో నిర్వహించారు. కాని మొత్తంమీదచూస్తే రచనాలోపంవల్లనేమో రక్తిగట్టలేదనిపిస్తుంది.

ఇందిర సుబ్రహ్మణ్యకుమారి ఇదివరకుకంటే ఎంతో పక్కించింది. వేషం ప్రథమంలో నవ్వుకిపోయినా చివరలో చాలాబాగుంది. పాట విషయం: హార్మోనిస్టు కలవలేదేమో: ఎవరికైనా అవకాశం యిచ్చినప్పుడుగాని అధిక్యం గణనకురాదు, శ్రీదేవి పాట మాధుర్యంగానే వుంటుందిగాని మరీ లోటో. కాకివాత్రి సుబ్బయ్యశాస్త్రిలవారి సహజనటనా కౌశలం నన్ను ముగ్ధుడ్నిచేసింది. సినిమాలో చూస్తున్నట్లే అనిపించింది. చివర వారికి వినిపించలేకన్నారు. రెడ్డిపాత్రధారి గాదెపల్లి రామయ్యకు ఒకితనాలిటీవుంది. కాని ఓవర్ కాకుండా చూచుకోవాలె. సామాన్యజనం దాన్నే అభిలషిస్తారేమో: వేషం, భాషా బాగానేవున్నవి. ప్రచారకుడు యాశ్వరవాన్. సైగల్ మాదిరి కమ్మగా పాడగలడు: సహజంగా నటించగలడు. కాకినాడ, బందరు రంగాల్లో గూడ మన్ననలందిన నటకుడు. కాని నేను పీర్ని జాడిడం యిదే ప్రథమం. గానం నాకు తృప్తికరం లేదు. బూరగపల్లి మన పెద్దాసుపత్రి నరుసులకంటే దర్శనీయంగావున్నారు. ఇక జగదీష్, డాక్టరు ము వ్వగు పాత్రలంతా గూడా పరవాలేదనిపించారు. వెల్లంకొండమాదిరి గబ్బుగొట్టిన పడింట్టిన పిడపు బుగొళ్ళటీగూడ లేకుండా పోవడం ముదావహం. ఇంతా లక్ష్మిరెడ్డి-కాదు లక్ష్మీకుమార్ రెడ్డిసిగార్పి:— నటుడేమో సమర్థుడే, నో డౌట్. కాని అరోజ సంతృప్తి నివ్వలేదేమోనని నా యనుమానం.

గురుదాసు.

● సూళూరుపేటలో - రెండు.

7 రాత్రి నెల్లూరువారి డబ్బల్ ప్రోగ్రాము చింతామణి. మార్కేండేయ. శివరాత్రినాడుతప్ప తక్కినరోజులలో రెండు నాటకాలువేయ సంకల్పించడం అనాలోచితం. ఎన్ని సీనులు తగ్గించినా 10 తేది తెల్లారు రోజీమాదిరి తెల్లవారితీరింది. అట్లయినా గూడా రెండు నాటకాలూ అసంపూర్ణమై రక్తిగట్టనందున అవాక్యాడం వ్యర్థమైనది. మిత్రులందర్నాన చేతిపంపుకు పలుకుకోవడమే నెంకటేశ్వర్లుకులాభం.

మన బుర్లా, లక్ష్మీకాంతం, రమణమ్మ పురవ్ చిల్డ్ పురవ్ శ్యామలా కుమారి ప్రభృతులు సమర్థతతోనే నటించారని నట కుటీసుదే అంటున్నారు.

నెల్లూరు - రోజీ

రంగూన్ రౌడి 10 రాత్రి పురమందిరాన.

12 గం|| కు పరదాయెత్తారు. పిడిదోగాతం మాదిరి తెల్లంగా తెల్లార్చారు. హెచ్చుకాలమేదివుంటే యీలాంటివి గమనించమని కోరిక.

తెల్లు కాఫోరు పుట్ట కాఫోరు ఆపాయంత్రం గ్రీణాయామువర్తచేరడం, ఎల్లో ఒకట్లు ఎగిరి వచ్చి కానుల చేతులో వేసుకొని వెళ్లడం. కిరాయినటులకు సరిపోవచ్చుగాని కళాప్రియులైన ప్రేక్షకులకు అత్యంతకరమైన విషయం. రిహార్సలప్పుడు రావించుపవవరివారి వారిధిగావుండడం సహజం. అందువల్లే సైతిసీరదనటకు రొకరొకరు అవాంతరంగా యిబ్బంది క్షన్ను యిచ్చుకోవడం, అవి ప్రేక్షకులకు చేదుగావుండడం జరుగుతున్న విషయం. కావున కిరాయి నటులను మాట్లాడేటప్పుడే ఒకటి రెండు రిహార్సల్సుకు హాజరుకావలసినట్లుగూడా ఏర్పాటుచేసుకోవడం మంచిది.

ఇక నటకం ప్రస్తావన:— రౌడీ డామ్మేటి. విగ్రహం, నటన, పాట, అన్నీ బాగున్నవి. కాని యిక్కడ సందర్భించలేదేమోనని నాయూహ. అన్నపూర్ణ సత్యవతీదేవి చక్కగా మాత్రం పాడగల్దు. ఇక గంగారామును తీసివెయ్, ప్రభావతిని తోసివెయ్ రాధాబాయిని లాగివెయ్, చిట్టిని నెట్టివెయ్. అంతే: "భయం బ్రతికించును స్వయంచంపును" అనే సామెత మన నటకులకు జ్ఞప్తిచేస్తున్నాను.

పోతే యిక మన నటకులు టి. వి. రమణ. శేఖర్లనుగూర్చి వెనుకటివ్రాతలే నిల్వలోవున్నవి. కొత్తగా వ్రాయతగిన వేమిలేవు.

హాల్లో జనాన్నిచూస్తే కల్లనిండినవేగాని కడుపునింపలేదేమో?

● నెల్లూరు - సారంగధర

15—4—44. చిత్ర - కరివ కెమాల్‌పాషా, సారంగుడు - రాజా, నరేంద్రుడు - వైరెడ్డి, కమలశ్యామల.

గతపర్యాయం చలే అద్భుతంగా ఉండని సింహపురీయులు రొట్టెలు వేశారు. ఈమాటు మన పాపిష్టి కర్మచక్షువులతోగూడా చూద్దాం.

## అబ్బే! అన్నంపెట్టా అంతే—

పృథ్వీసింగుగార్కి ఆతిధ్యమిచ్చి యుండుటచే "నేను కమ్యూనిస్టుగా మారినాననీ" కొందరిలో ఒక భ్రమవ్యాపించియున్నది. పృథ్వీసింగుగార్కి నేను విందువిచ్చుటకు ఏకైక కారణము వారును నేనును పంజాబీయులమై యుండుటయు, అహింసయందు అయనకెటుల విశ్వాసము కలిగినదో ముఖాముఖిగా తెలుసుకొన జిజ్ఞాసినై యుండుటయు నై యున్నది. ఇంతకుమించి ఏ విధమైన అన్యోన్యము మా యిద్దరకులేదు. భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమునకు నాకంటె ప్రబల విరోధియింకొకరుండరు. అంతేగాదు జపానుతో చేయికలుపుట ఎట్టి హానిప్రదమో అటులనే రష్యావెంట కండ్లు మూసుకొని నడచుట భారతీయజాతీయతకు, సంస్కృతికి మహా విపత్కరమని నా దృఢాభిప్రాయము.

—మదనమోహన విద్యాసాగర్. (తెనాలి)


## గనో - అరిష్టి

గనోరియావలన బాధపడువారి పాలిటికిది సంజీవి వంటిది. అపూర్వమైన దేశీయ మూలికలతోను, వంగం, శిలాజిత్తు, కర్పూరం మొదలగు వస్తువులతో చేయబడినది. అతినమ్మకమైన మందని పూర్తి యివ్వగలము.

సోలేజెంటు:
బి. ఎస్. రంజన్ అండ్ కో.,
పో. బా. 1228, మద్రాసు.


# క్రొత్తయిరిగేషన్ చట్టం.

## అధికార వివరాలు.

ఈచట్టాన్ని అనుసరించి ప్రభుత్వం రూల్సును తయారుచేసింది. దీనిప్రకారం ప్రభుత్వానికి ఏర్పడ్డ అధికారాలను యీక్రింది అధికారులకు పంపకంచేసింది.—

### రివిన్యూ బోర్డు.

జమీందారీవసైరా ప్రైవేటు వ్యక్తుల (ప్రభుత్వానికి సంబంధించని) ప్రదేశాలలో క్రొత్తపిటి వసతుల నిర్మాణమునకు సంబంధించిన అధికారాలున్నూ, ప్రభుత్వజలాధారాలనుండి ప్రైవేటు వ్యక్తుల (జమీందారులు వగయిరాల) స్వంతజలాధారములకు నీరు సప్లయిచేయు అధికారమున్నూ, ప్రభుత్వ నీరును జమీందారులు మున్నగు ప్రైవేటువ్యక్తుల జలాధారములకుయిచ్చినపుడు వాటిరేటు నిర్ణయించు అధికారమున్నూ రివిన్యూబోర్డు వారికిచ్చిరి. అయితే అట్టి రేటు మట్టుప్రక్కలగవర్నమెంటు భూముల రేట్లకు మించరాదు, ప్రభుత్వ జలాధారములనుండి కొంత నీరు మాత్రమే తీసుకున్నపుడు, తిరవ తగినంత తగ్గించవలెను.

### జిల్లాకలెక్టరు.

జమీందారీ వగయిరాలలోని జలాధారములను వాటి హెచ్చు పరిమితికి తగినట్లు రిపేరుచేయుటలోను, అభివృద్ధిపరచుటలోను, 200 యకరాలకుమించి సాగగుచున్న, లేక సాగుకానున్న భూముల విషయములో జిల్లాకలెక్టరుకు అధికారమివ్వబడినది. మరియు రెండు మూడు ఎస్టేట్లకు సంబంధించిన రిపేర్లయినపుడుగూడ జిల్లాకలెక్టరుకే అధికారమివ్వబడినది.

### డిప్టీకలెక్టరు,

పైచెప్పిన రిపేర్లు, అభివృద్ధుల విషయంలో ఆ జలాధారాలక్రింద యీ 200 ల కంటే తక్కువ సాగు భూములైనప్పుడు అట్టి సందర్భంలో డిప్టీకలెక్టరుకు అధికార మివ్వబడినది.

షరా:—సాగగు, లేక సాగుకాగల భూమి యీ 200 ల విస్తీర్ణముకు తక్కువా, ఎక్కువా? అనే సంశయం వచ్చినపుడు జిల్లాకలెక్టరుదే తుదినిర్ణయముగాసెంచును. కాని రిపేరు సాగించిన తర్వాత యీ వివాదమొచ్చినయెడల మొదట రిపేరు ప్రారంభించిన అధికారే అర్హతగల అధికారిగా అన్వయించి తీరాలె.

### సారాంశం.

ఇంత తేలిన సారాంశమేమనగా- కొత్త పిటివసతుల విషయం రివిన్యూబోర్డుతోను, పాత జలాధారముల రిపేర్లు వగయిరాలు 200 యకరాలకు మించినపుడు జిల్లాకలెక్టరుతోను, యీ 200 లకు తగ్గినపుడు డిప్టీకలెక్టరుతోను వ్యవహరించవలెనని తేలింది.


### కావున

ఈచట్టాన్ననుసరించి రైతులు పైప్రకారం ఆయాసందర్భాల బట్టి ఆయా అధికారులకు ప్రత్యేక ప్రత్యేకంగా (అన్ని గ్రామాలుకలిసి ఒకటిగా గాకుండా) అర్జీలు యిచ్చుకోవలెనని రైతులను హెచ్చరించవలసినది.

నెల్లూరుజిల్లా
జమీన్‌రైతు సంఘము,
నెల్లూరు.

బద్దెపూడి పేరారెడ్డి, అధ్యక్షుడు,
రావిపాటి మహానందచౌదరి, కార్యదర్శి.

షరా:-రూల్సుననుసరించి ప్రస్తుత అవసరం లగాలనమాత్రమే పైన చెప్పబడినవి.

HARANATH BABA & Co,
72, Mungamurivari St.
NELLORE.
✲
Dealers in Oil Engines, Steam Engines, Mill stores, Pumping sets, Pipes, Belting, Dynamos etc.



## చైనా డాక్టర్ షహ్యాజీగారి దంతవైద్యశాల

కృత్రిమ దంతములు ఒకొక్కటిగాను పూర్తి సెట్లుగాను కట్టబడును. ఇదిగాక బంగారు, వెండి పల్లు కృత్రిమదంతములతో జతపరచి కట్టబడును. ఇవి అసలు దంతములవలె నుండుటయేగాక నోటిలోపల ప్లేటు ఏమియు వుండదు. భోజనము చేయుటకు యిప్పటివలెనే సౌఖ్యముగ యుండును. అన్ని విధములైన దంతవ్యాధులు శాస్త్ర సమ్మతముగా చికిత్స చేయబడును. దంతములు నొప్పిలేకుండా తీసివేయబడును.

ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

కోమలవిలాస్ మిద్దెమీద :: ట్రంకురోడ్డు :: నెల్లూరు.

## నెల్లూరు టవునులో ★

230 అంకణాల స్థలం అమ్మకం.

దండాయుధపురంలో, గ్రెయిన్ పర్వేయింగ్ ఆఫీసుకు పడమరగా—
ఎంపైర్‌హోటలు — మొగళ్ళపల్లివారి సత్రానికి మధ్యగా —
రోడ్డుకు పడమర 230, అంకణాల ఖాళీస్థలం విక్రయించబడును.

వివరాలకు:—

★ వునుగు వెంకటసుబ్బరావు,
వకీల్ — దండిగుంట,
జనార్దనపల్లె పోస్టు, నెల్లూరు.

(2 వ పేజీ తరువాయి)

## నెల్లూరు ముచ్చట్లు

కావలిస్తే కావలి స్టోరునుంచి తెచ్చుకున్నారట. ట్రంకురోడ్డులో రెండు అంగళ్లవారు స్టాకుచేసి, బ్లాంకు మార్కెటులో అమ్ముతున్నారని తెలుస్తుంది. మద్రాసు పౌన్డర్ కంపెనీవారు వ్యక్తులకివ్వకుండా కో. ఆ. స్టోరులకు మాత్రమే ఎందుకివ్వకూడదు?

ధాన్యం ధరలు

పాతవడ్లు పుట్టి 1 కి రు 173 ల ప్రాప్తికి కొన్న వాటిని 205 పుట్లు తహసీల్దారు సుమారు 1½ నెల క్రిందట రిక్విజిషను చేశారు. యిప్పుడు రు 140 లెక్కన యీ వెళ్ల వెంకట వర్పయ్యశెట్టిగారికి యివ్వమంటున్నారట. ఆయన బియ్యంచేసి సేరు 1 కి 0-4-2 ల రేటు ప్రకారం అమ్మతాడట. ఈ ధాన్యంయొక్క స్వంతదారులు మేమే బియ్యం చేయించి సే 1 కి 0-4-0 ల వంతుననే అమ్ముతామంటున్నారు. కాని యివి రెండూ అబద్ధమే. వర్తకులు అపరాలాఅమ్మరు. కావున కో.ఆ. స్టోరులకిచ్చి వాటి ద్వారా అమ్మించవలసిందేగాని ప్రైవేటు వ్యక్తుల ద్వారా అమ్మించడం ఏమీ ప్రయోజనంలేదు. రేషనింగ్ వస్తున్నది గదా! ఆహోర్ సేల్ డీలరుకే యివ్వకూడదా?

ఉలవలు :-బజారులో ఉన్న వులవల నన్నిటిని రిక్విజిషనుచేసి రు 1 కి 6¾ సేరువంతు అమ్మమన్నారు. 95 బస్తాలు కో.ఆ. స్టోరుకుచేరినవిగూడ. కాని స్టేఆర్డరువచ్చినందున అమ్మకం నిలిచిపోయింది.

గోధుమలు :—రెండు కట్టలు మాత్రం చిన్న స్టోరువారికి యిచ్చారు. ధర నిర్ణయించి తక్కినవి గూడ వెంటనే స్టోరుకు యిప్పించమని R. D. O. గార్ని కోరుతున్నాం.

మైదా :—200 బస్తాలదాక స్టాకులోవుంది. ధరల పట్టీ యింకారాలేదు. బజారులో యెక్కడా ఒక పలంగూడ మైదా దొరకటంలేదు. పేస్టుకుగూడబాధ పడుతున్నారు. పైకి వ్రాసియైన త్వరలో ధరలు తెప్పించివెంటనే స్టాకు విడుదలచేయాలని తహసీల్దారు గారిని మా కోర్కె.

### పాటూరు సుబ్బరామయ్య అప్పీలు

"ఒక రివాల్వరు స్వంతదారుకు తెలియకుండా ఆ రివాల్వరుతో యెవరో జరిపిన ఖూనీకి స్వంతదారు యెలా బాధ్యుడుగాడో, అదే విధంగా ప్రెస్సు యజమానికి తెలియకుండా, యెవరో రాజద్రోహకరమగు కాకితాలు అచ్చు వేసుకున్నదానికిప్రెస్సు యజమాని బాధ్యుడుగాజాలడు" అని శేషప్ప జడ్జీగారు తీర్పు చెప్పి ప్రెస్సును వాపసు యిచ్చివేశారు.

నిషిద్ధకరపత్రాలు స్వాధీనంలో వుంచుకున్నందుకుగాను 2 సంవత్సరాల శిక్షవిధించేస్తూ "త్వరలో విచారణపూర్తి చెయ్యవలసిన కేసును జామీను యివ్వకుండా 5 మాసాలు క్రిందికోర్టువారు నడిపారుగాబట్టి ఆ అయిదు మాసాలు శిక్షలో తగ్గించవచ్చు"రు. అంటే 19 మాసాలశిక్ష ఖాయం చేశారన్నమాట.

### అపీ - ఇపీ

ఎలెక్ట్రిసిటి కార్మికుల సంఘం 9 తేదిన స్థాపించబడినది. అన్నదాత ఆదినారాయణయ్యగార అధ్యక్షులు, వి. యస్. దత్తు ఉపాధ్యక్షులు. కా. రా. నాథం కార్యదర్శి, కోశాధిపతిగా ఎన్నికైనారు. కార్మికులనంతా సభ్యులుగా చేరమంటున్నారు కార్యదర్శి. పర్యవసానమెంతుంది?

* * *

నెల్లూరు చేంబరు ఆఫ్ కామర్సు (వాణిజ్యమండలి)ను గూడా 9 తేది స్థాపించిరి. పైడా సుబ్బరామయ్యగారధ్యక్షులుగను, కా. రా. నాథం-కోట వెంకటరంగం, గార్లను కార్యదర్శులుగను ఎన్నుకొనిరి.

### టవును సినిమాలు

కొత్తహాల్లో పరదేశీ హిందీ చిత్రం ప్రదర్శింపబడుతోంది—

వినాయక :—18 తేదినుండి "పైగామ్" ప్రదర్శింపబడబోవుంది. ఇది శ్రీమతి సాధనబోస్, శ్రీయుత సురేంద్ర నటించిన హిందీ చిత్రం, కథ మనకు తెలియకుండానే యిబ్రహీం గారికి గా నడుస్తుంది. దీనికి మన ప్రేమన్ టాకీసవారు డిస్ట్రిబ్యూటర్లు, చిత్రంచూడ తగివుంది.

దీని తర్వాత "సత్యావతి" పిమ్మట గరుడగర్వభంగం అనుకున్నారు, కాని సత్యావతిరాదట. కావున దీని తర్వాత గర్వభంగమే వుంటుంది.

వినాయక మేనేజిమెంటుగూడ బహుశా 19 తేది నుండి యతిరాజం రంగయ్య బదుల్చేతికిపోవచ్చు కథ సవ్యంగా నడిస్తే.

## ముఖ్య వార్తలు

మునిసిపాలిటీలన్నింటిలో రేషనింగు పూర్తి అయినతర్వాత పెద్ద పంచాయతీబోర్డులలోగూడా రేషనింగ్ పెడతారట. 'ఐకమత్య శ్రమం' అన్నారుఆపెద్దలు.

* * *

రైల్వేరేట్లు హెచ్చింపబడెట. "మొలబంటి దుఃఖంలో మోకాలిబంటి సంతోషం"—

* * *

గుజరాతులో మునిసిపల్, జిల్లాబోర్డుల ఎన్నికలలో 200 సంస్థాలలో కాంగ్రెసు 189స్థానాలను గెల్చింది. పులంబెట్టె కొంది బంగారుకు వన్నె ఎక్కుతుంది చర్చిల్ బావా!

* * *

నరోదా అనే గ్రామంమీద కొందరు కోపిడిగాండ్రుపడి లక్ష యినభైవేలు దోచుకొన్నారట. కాకిరాలె గదా వాళ్ల మొహం ఏం జేసుకుంటారులే!

* * *

రేషనింగ్ :—హిందూదేశంలోరేషనింగ్ పెట్టిన, పెట్టుతున్నవి 130 పట్నాలూ, 250 లక్షల ప్రజలూ నట.

### రేషనింగు

యానాదిగుడిశెలకు గూడ నెంబర్లు యివ్వవలసినట్లు యేర్పడినందున రేషనింగు ప్రారంభించే తేదీ దూరమయింది. బహుశా మే 7 తేదీ ప్రారంభం కావచ్చు. ఎప్పుడైనా ఆదివారంతోనే రేషనింగు ప్రారంభమౌతుంది. రేషన్ కార్డులు 13,500 కుటుంబాలకుందేట్లున్నవి. టౌనులో రేషనింగు లెక్కలబట్టి జనసంఖ్య-పెద్దవారు 46852, పిల్లలు 14148 (21 వార్డు మాత్రం యింకా లెక్కకాలేదు.) టవును అంటికి దినానికి 421 బస్తాల బియ్యం కావలసివుంటుంది. బస్తా 1872 సేర్లు, ఈబియ్యం సప్లయికి ఆత్తివరపు వెంకట్రామిరెడ్డిగారు, మార్కెటింగ్ ఫెడరేషను యీ యిరువురు హోల్ సేల్ డీలర్లట.

### నెల్లూరు సోదాలు

7, 8, 11 తేదులందు 5, 6 యిండ్లు పోలీసులు సోదాచేశి బచ్చు గురవయ్యశెట్టిగారితాలూకు 80 సిమెంటు బస్తాలు, కొన్ని సబ్బుపెట్టెలు, 42 గ్లాసు దబ్బాలు, 350 క్లాసులు, కొన్ని నేస్తిరేకుల్ స్వాధీనంచేసుకున్నారు. వస్త్రి చిన శ్రీరాములుశెట్టి తాలూకు 4½ గ్రోసులు చిప్పపెట్టెలు, 4 బస్తాల చక్కెర, కొన్ని నోటుబుక్కులు, కొన్ని కూటికూర ఆయింటుమెంట్లు వశపరచుకున్నారు. కంచెర్ల కన్నయ్యశెట్టిగారి తాలూకు 80 బస్తాలు సిమెంటు స్వాధీనంచేసుకున్నారు. మరొకచోట 20 బస్తాలు బొగ్గులు వశం చేసుకున్నారు. కేసులు పెట్టటానికై ప్రభుత్వ అనుమతి కెదురుచూస్తున్నారట.

— విమర్శకుడు.

### నెల్లూరు బజారు ధరలు

| | | |
|---|---|---|
| కొత్త మొలగొలుకులు పుట్టి 1 కి | రు. | 141-8-0 |
| రాగులు | ,, | 180-0-0 |
| జొన్నలు | ,, | 210-0-0 |
| సజ్జలు | ,, | 215-0-0 |
| పెసలు | మా॥ 1 కి రు. | 16-0-0 |
| పిల్లిపెసళ్లు | ,, | 7-0-0 |
| మినుములు | ,, | 22-0-0 |
| కందులు | ,, | 20-0-0 |
| మద్రాసు సవరు 1 కి | రు. | 56-4-0 |
| వెండి తులం 1 కి | | 1-8-0 |

## పల్లెటూళ్లు

### కందుకూరు

అన్నదానం

కందుకూరులో శ్రీరామనవమికి 1500 మందులకు అన్నదానం చేశారు. ఇది యీకాలంలో చేయాల్సిన పుణ్యకార్యాల్లో ముఖ్యమైంది. ఈమారిరి 26 యేళ్ల నుండి యిక్కడ చేస్తున్నారు.

పంచాయితీబోర్డు ఖ్యాతి.

ఒక సంవత్సరాన్నుండి సూపర్సీడ్ చేయబడివుండే పంచాయితీబోర్డుకు యెన్నికలు జరిపేనిమిత్తం 6 తేదిన నామినేషనులకు ఉత్తరువులు జారిచేశారు ప్రభుత్వంవారు. కాని. బోర్డులో ప్రజాప్రతినిధులకు యేమాత్రం అధికారాలు లేకుండా వుండబట్టిన్ని అన్నిపార్టీలు కల్పి అడిగినా నిజమైన అధికారాన్ని దారితరేతానికి బ్రిటిష్ ప్రభుత్వం యిచ్చేందుకు మొహెయ్య చూపినందునను యీ పంచాయితీబోర్డులో మనం జొరకరిందబోయేదేమని పూరిప్రజలంతా అనామినేషనలేస్తే పోలేదు. 18 స్థానాలకు 3 గురు ముస్లిములు మాత్రం వేశారట. ఆటీ తర్వాత రాజీనామా యిస్తామనుకోవి.

సెహబాష్! కందుకూర్!! పికెట్యాగముండేలు ఎలెక్షన్ ఆపినరు యిదేంవిదా బాబోఅని దుంపల యింటి పత్తాలేకుండా పారిపోయారు.

రేడియో

చెడిపోయి రెండుమాసాలయినా ఇంకా మోక్షం కనుపించలేదు. —ఎల్. కె.

కలువాయి.

అమ్మవారు మమ్మరంగావుంది. పోలేరమ్మకు తిరునాళ్ల చెయ్యాలనుకుంటున్నారు.

కట్టెలు మాఱుగూడా ప్రియమైనవి.

—వెంకయ్య

### ఇందుకూరుపేట.

9 తేది ఇందుకూరు కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జాతీయ గ్రంథాలయం సమావేశం జరిగి యితర గ్రామస్తులు సభ్యులుగా వుండాలంటే 3 రూ. ధరావత్తు కట్టాలని. పుస్తకాలు తీసుకపోతే వారంలోపల వాపసు చేయాలని గ్రంథాలయాభివృద్ధికి యితరుల కోరాంచి తీర్మానించారు. —సెక్రటరి

## కనిగిరి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 658/1943.

అరవీటి వెంకట సుబ్బయ్య .... వాది

(1) విరష వద్దనమ్మ వగైరా .... ప్రతివాదులు

1 ప్రతివాదికి తెలియచేయునదేమనగా :—

నీ వగైరాల పేరున వాది ప్రాసోటు దావా రూ 110-0-0 లకు యీ నెంబరు దావాతేయున్నాడు. యింధు విషయమై నీ కేమయినా ఆక్షేపణయున్న యెడల నీ 19-4-1944 కి పగలు 11 గంటలకు కోర్టులో హాజరయి మనవి చేసుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు పుత్తరువు చేయబడును.

కనిగిరి 10-4-44 } వెన్నెలగంటి గోపాలరావు వాది వకీలు.


## కృష్ణా అండ్ కో.,

బుక్ సెల్లర్సు etc., ట్రంకురోడ్డు (పార్కు ప్రక్కన) నెల్లూరు.

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములు స్టేషనరీ సామానులు రోజు అవసరాలు ఎవరికేయే రకము కావలెనన్న చౌకధరలకు దొరకును.

వస్తున్నది-

గరుడ

# గర్వభంగం

నెల్లూరు వినాయకహాలుకు.

గగ్గయ్య — రామకృష్ణశాస్త్రి
వేదాంతం — భరతశాస్త్రి
నటేశయ్య — రామశాస్త్రి
భానుమతి — కమలకుమారి

మున్నగు విఖ్యాత తారాగణం పాల్గొన్న తెనుగు చిత్రరాజం.

దర్శకుడు

ఘంటసాల బలరామయ్య

వివరాలు పూర్తిగా వచ్చేమాటు.

# "ఏడుగొండలవాడా - - వెంకటరమణా"

హిందూ గౌర్నర్లేనాడు బ్రిటీషు సింహాస్నిగూడా నీ కొండకు రప్పించుకొన్నావా? ఎంత టక్కరి వాడవయ్యా !!

— మా విమర్శకుడు —

"సీ॥ పుణిమందిలో పట్టుబగలైన నిలువెల్ల
దోచి తోచని పచ్చిదొంగవాడ
ఏరికైనను తిరుపొరమ్ము జేయించి
పంగనామములెట్టి పంపువాడ
వడ్డిలో కాసైన వదల కంతకునంత
గుంజిగైకొను రాతి గుండెవాడ
కడుపేదనని మొట్టికిడ నెత్తిదొబ్బైన
పెట్టి బొమ్మని అడ్డుపెట్టువాడ
గీ॥ పేరుగొప్పయు మూరగవూరు దిబ్బ
యనెడు న్యాయంబునకు లక్ష్యమైనవాడ
ఇటులనుండియు జగముల నేలువాడ
వమ్మురయజూడు అలిమేలు మంగపేద!"

"ఏడుగొండలవాడా వెంకట్రమణా వేడుకో వేడుకో" అని ముసలీ ముతకా మోకాళ్లబట్టుకొని ఏడుకొండలు ఎక్కి వెంకటేశ్వరుని సన్నిధికి చేరే వారు యీనాటి దాకా. ఇహ ఆ బాధ తీరిపోయింది. యుద్ధం ఆగితే గిగితే, బస్‌సర్వీస్ వేస్తేగిస్తే, మనం ఆవేళ్లొంపుంటే గింటే, ఇక బండిలో వెళ్లి బండిలో రావచ్చు—

యుద్ధానికి ముందుకొండయెత్తు 2600 అడుగులు; ఇప్పుడూగూడ అంతేలేండి! మోకాళ్ల బట్టుకొని వడిచి ఎక్కినా, డోలీల్లో నరవాహనాలమీద సవారి చేసినా దేవునిపాద పద్మాలసన్నిధికి నిజంగా 5½ మైళ్లదూరంవుండ సర్వే గొల్సుకొ త్త ప్రకారం.

ఇప్పుడు దేవాలయ కమిటీవారు 8 లక్షలు ఖర్చు చేసి మోటారుకార్లు, బస్సులు, వాయువేగ మనో వేగాలతో పరిగెత్తడానికి 27 అడుగుల వెడల్పు, 11½ మైళ్ళు పొడుగున ఒక కొత్తరోడ్డు నిర్మించారు. "మెట్టయినాసులువైన దారిన బొమ్మని"

మువతి వహించిన గవర్నరు శ్రీమాన్ హోప్ దొరగారు సపత్నీకంగా విచ్చేసి స్వస్తిశ్రీ తారణ, చైత్ర బహుళ విదియ సోమవారము స్వాతినక్షత్ర యుక్త శుభకారాంశమున అంటే ఏప్రెలు 10 తేదిన యీరస్తా ప్రారంభోత్సవమును తన బంగారు కైరిత్త వహస్తంతో జరిపి హిందూదేముణ్ణి, హిందూ మతాన్ని పునీతంజేసి చరితార్థులైనారు. అంతేగాదు తన స్వంతకారులో గవర్నరు వధూవరులు కొత్త రోడ్డుమీద కొండమీద దేముని సన్నిధికి ప్రథమ యాత్రజేసి దేవుని మన్ననలందారు. వీరు తలనీలా లివ్వలేదు, పంగనామాలు పెట్టలేదు, తోళసి పూసలు ధరించలేదు, డిప్పరబ్బ సలాసినవని జేయించుకోలేదు. కాని భక్తకోటిలో మాత్రం జమపడ్డారు.

1½ లక్ష ఖరీదుంతేసే వెండి రథం, 2½ లక్ష వెలగల సువర్ణమయ రత్నఖచిత కిరీటం, ఆపాద మస్తకం మణిమయ భూషణాదులు, కావలసినన్ని గ్రామాలు, లెక్కకుమించిన అస్తిపాస్తులు, వెయ్యి మంది నౌకర్లు, 87 గురు కష్టురోగులు, వేలకొలది కూటికిలేని సామాన్య ప్రజలు, దొంగలు, దోపిడి దోరులు, అడ్డగాండ్లు, కలిగి ధనధాన్య భోగభాగ్యా లతో తులతూగుతూ అడుగెత్తి క్రిందపెట్టకుండా యింత కాలాలం నడుపుతున్నావంటే "కలౌ వెంకటనాయకా" అన్నది సార్థకం జేశావయా!

అంతేనా? 170 సంవత్సరాలనాడు బ్రిటీష్ ప్రభుత్వమనే శక్తివచ్చి సింహాసనం వేసుకొని దేముళ్లను చెయ్యాలను గడగడలాడిస్తుంటే, జమీందార్లు— స్వదేశీ సంస్థానాధీశ్వరులు హారతి పళ్లెంబట్టి"పాహిమాం" అని పాదాక్రాంత మౌతుంటే, నీవేమో కొండదిగొచ్చి ఒకసలామైనా గొట్టకుండా తన్నా సాహెబ్‌మారిరి కొండెక్కి కూర్చొని, 8 లక్షలతో కొత్తరోడ్డు వేయించి ఆ బ్రిటీషు ప్రతినిధి, రాష్ట్రపాలకుడు, అధికార గౌరవుడైన ఆ గవర్నరునే భార్యాసమేతంగా నీ కొండకు రప్పించుకొని సలాం గొట్టించు కొన్నావంటే నీ ప్రజ్ఞాధిక్యాలను ఎంతని వర్ణింపను?

అంత పొడుగు మీసాలుగల అన్యమత బ్రిటీషు సింహాస్నే 170 యేళ్లపోరి నీ పాదాక్రాంతంచేయించుకున్నావంటే, యిక యీ హిందూ గౌర్నరులు ఒక లెక్కా? డొక్కా? అనాడు హిందూపిల్లల్ని మహమ్మదీయులు ఎత్తుకపోతుంటే, వాళ్లాతలబడుచు బీబీనాంచారమ్మను నీవు ఎత్తుకొచ్చి పెళ్లాడి యిస్లాం మతాన్ని జయించావ్; ఈనాడో అన్నిమతాలు, అందరు దేవుళ్లు ముడుపు చెల్లించి మొక్కుతుంటే బ్రిటీష్ క్రైస్తవ ప్రతినిధి గవర్నరునే నీ సన్నిధికి రప్పించుకొన్నావ్ రఘునాథరెడ్డి శ్రీహరినాయుడు గార్లతో చెప్పి.

నీవాజ్ఞకు, నీ చతురతకు, నీ మహత్తరశక్తికి, నీ టక్కు టమార యింద్రజాల మహేంద్రజాలాది విద్యలకు, నీ సమయానుకూల వర్తనకు యివే మా ధన్యవాదాలు. కాని యింతవరకు ఎల్లాగో తప్పించుకొని బ్రతికావు. ఇక మా కాంగ్రేసువాళ్ళ చేతుల్లో నీ భోగభాగ్యాలు ఎంతవరకు దక్కించుకొంటావో చూద్దాం!

---

## మాటలు మాత్రము కోటలు దాటుతాయి.

(3వ పేజి తరువ.)

గర్వభూతులగు యూరపియనుల ఉష్ణప్రకృతత్త్వముతో ప్రపంచానికి చాలా అనర్థమవుతుంది. స్వాతంత్ర్యం, సమానత్వం, సోదరత్వంమున్నగు ఉన్నతాశయాలు గురించి ఉత్తేజకరంగా మాట్లాడే ప్రతి సారిగూడ, యూరపియన్ పెత్తందారులు ఆసియా, ఆఫ్రికాల విషయమై తమ మనోగత భావాలను బయటపెట్టారు. [సశేషము]

## లోకాభిరామాయణం

[మొదటిపేజి తరువ]

లోకమంతా స్పెయిన్ ప్రజలకు ద్రోహంచేసిన నాడు, రష్యా ఒక్కటైవారికి సహాయపడినందుకు మాత్రం ధన్య రష్యా నిస్సందేహంగా అభినందనీయ.

స్పెయినులో నెగ్రీన్‌తో మాట్లాడి పిషర్ అప్పుడే మాస్కోతిరిగివచ్చి, డిమిత్రావ్‌తో చర్చించడం ఆరంభించాడు. నెగ్రిన్ స్పెయిన్ సోషలిస్టుపార్టీ నాయకుడు. అతడి ఫిర్యాదు ఏమంటే, "కమ్యూనిస్టులు, సోషలిస్టులు సంపూర్ణంగా ఏకమై కంగా పనిచేస్తూవుంటే చివరకు అంతా కోమింటార్న్‌లో కలిసిపోయే స్థితివచ్చింది."

అందుకు డిమిత్రావ్ సమాధానం చెప్పాడు గదా! "కామ్రేడ్ ఫిషర్‌వాళ్లందరినీ కోమింటార్న్‌లోగాకపోతే రెండవ అంతర్జాతీయ సంస్థ"లో కలియ మనరాదా?"

పిషర్ ఆమాట వినేసరికి విర్విణ్ణుడై, "డిమిత్రావ్, భయ్యా, ఏమంటున్నావ్?" అని అడిగాడు.

రెండవ అంతర్జాతీయ సంస్థలో అందరినీ చేరమన్నాను. ఇంతేమన్నాను?—అని తిరిగి మందహాసంగా డిమిత్రావ్ సమాధానం చెప్పాడు.

స్పెయినులోవలెనే, ఆసమయంలో ఫ్రాన్సులో కూడా సోషలిస్టు-కమ్యూనిస్టు ఐక్య ఉద్యమం విజృంభించింది. స్పెయిను, ఫ్రాన్సులు రెండూ, ఐక్యసిలోగాలుగా రెండవ అంతర్జాతీయ సంస్థలో కలిస్తే ఇక కోమింటార్న్ ఎక్కడుంటుంది?

కోమింటార్న్ ఎక్కడా వుండదని డిమిత్రావ్‌కు తెలుసును. తెలిసే చెప్పాడు. ఎటుదిరిగీవుండదని ఆతడికి అనాడే తోచివుంటుంది. రెండవ అంతర్జాతీయ సంస్థలో ప్రపంచంలోని దిట్టమైన సోషలిస్టు, కమ్యూనిస్టు భయ్యాలంటూ చేరే సరికి ఆ సంస్థ స్వరూపం మారి, అది సోషలిస్టు విప్లవ మార్గాను సారికావచ్చును గదా!

ఇటువంటి ఆలోచన ఏదో ఒకటి డిమిత్రావుకు తట్టివుంటుందని ఊహిస్తున్నాను.

* * *

ఇంతమాత్రాన రష్యా బూర్జువా జాతీయ దురాక్రమణ అహంకార మార్గాన్ని అనుసరిస్తున్నదని అనడం సాహసం.

ఆ మార్గం కేవలం ఆత్మసంరక్షణార్థం రష్యాకు అనుసరణీయం కాదు.

తాత్వికంగా రష్యా విప్లవ విగ్రాహకాలేదు. కాదనికూడా నా విశ్వాసం. వాస్తవానికి కానక్కర లేదు.

అందుకు నిదర్శనం రుమేనియా విషయమై మొలోటోవ్‌చేసిన ప్రకటనయే.

ప్రపంచ విప్లవంతెచ్చి, మనల్నందరినీ రష్య ఉద్ధరించలేకపోవచ్చు; కాని సోషలిజాన్ని చంపదు: ఆత్మహత్య చేసుకోదు. పరదేశ స్వాతంత్ర్యాన్ని హరించదు. సరిహద్దులలో రాజ్యాన్ని మాత్రం గీపెట్టినా వదలుకోదు.

* * *

రెండవ అంతర్జాతీయసంస్థ: ఇది కోమింటార్న్ రాక పూర్వం ప్రపంచ సోషలిస్టుల కందరికీ నిలయంగా వుండేది. రష్యా విప్లవానంతరం, లెనిన్ నాయకత్వాన్ని అనుసరించి అతివాదులగు సోషలిస్టులు "కమ్యూనిస్టులు" అని తమ్ము తాము కొత్తగా నామకరణం చేసుకుని మూడవ అంతర్జాతీయ సంస్థ నొకదానిని స్థాపించారు. దాని పేరే కోమింటార్న్.


## నిరాశ జెందకండి

దుస్సాంగత్యమున హస్తప్రయోగముచే వీర్య పటుత్వమును గోల్పోయిన నిరాశాజీవులకు కల్పతరువు. వెంటనే వ్రాసి తెలిసికొనుడు.

డా॥ టి. రామచంద్రరావు.

మిరియాల పాలెం, ఒంగోలు.

## పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. మిగులు పథనవసరంలేదు. వారం మందు రు 5-0-0

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

## ముఖ్య గమనింపు

అనంద సుధ :— బంహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 లొ. రు 2 8 0

సుధాకస్తూరివటి :— అజీర్ణము, జ్వరము, మొ॥వ్యాధులకు 50 మాత్రలు రు 0 8 0

ఆరోగ్యసుధ :— సమస్త మేహ వ్యాధులకు 60 మా. రు 4 0 0

శ్రీసుధ :— స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు 3 0 0

భృంగామలక తైలం:— సమస్త శిరోవ్యాధులకు 4 లొ. 1 0 0

మాదీఫల రసాయనము :— సమస్త పైత్యవాధులకు 4 లొ. 1 0 0

డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి. (M. S. M. Ry.)

మీ ఆరోగ్యానికి గ్యారంటీ! ★

## శక్తిమయి

(రేహ్యం)

అన్నివిధాల బలహీన వ్యాధులకు అహారం ...

శక్తిమయి 20 రోజులకు 3 రు. 40 రోజులకు 5 రు. ...

సూరజ్ ఫార్మసీ.

వాషర్‌మెన్‌పేట : : మద్రాసు.

నెల్లూరు, కృష్ణ, గుంటూరు, గోదావరి, వైజాగ్ జిల్లాలకు సోల్ ఏజంట్లు :—

కావలి బ్రదర్స్.

గూడూరు (నెల్లూరుజిల్లా)

★ సరమ్మాన్

నికరమైన

నమ్మకమైన

కమ్మని

## కాఫీ

నరసింహం & కో.

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

పట్టువస్త్రాలకు ఉనికిపట్టు

శ్రీ

## దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు : : నెల్లూరు

## యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0

(ఖర్చులు ప్రత్యేకము)

అడ్రసు :

పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు

ఆరోగ్యభవనం

దండువారివీధి, : : నెల్లూరు.


రోడ్డు మెయింటనెన్సు పనులకు

## టెండర్లు

1944-45 సంవత్సరపు నెల్లూరు జిల్లాబోర్డు రోడ్ల మెయింటెనెన్సు పనులకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లు తమ టెండర్లను సీలుచేయబడిన కవర్లలో నెల్లూరు జిల్లాబోర్డు యింజనీయరువారి ఆఫీసుకు 1944 సం॥ ఏప్రెలు నెల 18 తేది మంగళవారము సాయంత్రము 5 గంటల లోపల చేరునట్లు పంపుకొనగోరనైనది. సదరు టెండర్లను 1944 సం॥ ఏప్రెల్‌నెల 19 తేది బుధవారము వుదయం 11 గంటలనుండి విప్పబడును. పూర్తి వివరములు విపులమైన టెండరు నోటీసులో కలవు. ఆ టెండరు నోటీసు నెల్లూరు జిల్లాబోర్డు యింజనీరింగు శాఖకు సంబంధించిన ఏ కచ్చేరిలోనైనను దొరకును.

నెల్లూరు } 11-4-44.

యస్. శేషగిరిరావు,

జిల్లాబోర్డు యింజనీయరు.

Printer, Publisher, & Editor; N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (S. L)